## క్లుప్తంగా

### 'అధికారుల నిర్లక్ష్యంతోనే ముంపు'

భద్రాచలంఅర్బన్: ఇరిగేషన్ అధికారుల నిర్ల క్ష్యం మూలంగానే భద్రాద్రిని వరదనీరు ముం చెత్తుతోందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపించారు. బుధ వారం ఆయన స్థానిక సీపీఐ నాయకులతో కలిసి పట్టణంలోని ముంపు ప్రాంతాలలో పర్య టించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అస్తవ్యస్థంగా ఉన్న డ్రెయినేజీల వల్ల మురుగు నీరు దిగువకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో విస్తాకాంప్లెక్స్, పలు కాలనీల్లోకి వరదనీరు వచ్చి చేరుతోందని విమర్శించారు. కార్యక్ర మంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం బి.నర్సారెడ్డి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకట రామారావు, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

మణుగూరురూరల్: పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. తొలుత సంఘ భవనంలో పూజాది కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి, మండల అధ్యక్షులు డాక్టర్ దుస్సా సమ్మయ్య మాట్లాడుతూ.. చేనేత రంగాన్ని, పద్మశాలిల హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్య దర్శి కోట శ్రీనివాస్, రుద్ర నాగరాజు, మేరుగు రవీంద్రనాథ్, గుండ్ల వెంకటేశ్వర్లు, జీవి, కొరి బసవయ్య, దాసరి అనిల్‌కుమార్, గంగిశెట్టి శ్రీనివాస్, జాగరపు కనకయ్య, ఎదగాల వెం కన్న, గోదారి రాజేశ్వరరావు, వనం శ్రీనివాస్, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డుపై నాట్లు వేసి నిరసన


నాట్లు వేస్తూ నిరసన వ్యక్తం చేస్తున్న స్థానికులు

గుండాల: రోడ్డు బురదమయంగా ఉందని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టు కుంటున్నా పట్టించుకోవడం లేదని మండల కేంద్రానికి చెందిన సంత వీధి కుటుంబాలు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజులుగా వాన పడుతుండడంతో రోడ్డుపై బురద ఎక్కువైంది. దీంతో బుధవారం ఆ బురదలో నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. సంతతో పాటు, హాస్టల్స్, కళాశాల, కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, నిత్యం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి రోడ్డుపై గ్రావెల్ వేయా లని వేడుకుంటున్నారు.

### కలెక్టర్‌కు వినతి

అశ్వాపురం: మండల పరిధిలోని సీతారాం పురం గ్రామంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్‌ను మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత కలిసి పలు సమస్యలపై కలెక్టర్‌కు విన్నవించారు. గొల్లగూడెంలో నిరుపయోగం గా ఉన్న నీటిపారుదల శాఖకు చెందిన 18 భవ నాలు నిరుపేద దళితులకు కేటాయించాలని, ఎలకలగూడెంలో పూర్తయిన డబుల్‌బెడ్ రూం ఇళ్లను అర్హులైన గిరిజనులకు కేటాయించాలి. ఇసుకవాగుపై వంతెన పనులు వెంటనే పూర్తి చేసి గిరిజనుల కష్టాలు తీర్చాలని, మండలం లో అన్ని గ్రామాలలో రేషన్ దుకాణాలలో వేలిముద్ర పడక ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్య పరిష్కరించాలని కలెక్టర్‌ను మాజీ ఎం పీపీ కోరారు.

### ఆదివాసులపై దాడులు ఆపాలి


ఐటీడీఏ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

భద్రాచలంటౌన్: భద్రాచలం ఏజెన్సీలో ఆదివాసీ గిరిజనులపై జరుగుతున్న దాడులను వెంటనే ఆపాలని ప్రగతిశీల మహిళ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం భద్రాచలం ఐటీడీఏ ఎదుట నిరసన తెలిపి ఏపీఓ డేవిడ్ రాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు మోకాళ్ల రమేష్ మాట్లాడుతూ.. ఆగస్టు 9న అం తర్జాతీయ ఆదివాసి హక్కుల పోరాట దినంగా జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ భద్రాచలం డివిజన్ కార్యదర్శి సున్నం భూలక్ష్మి, కొడెం రాధ, కణతల ధనల క్ష్మి, పర్సిక వెంకటరమణ, కురసం సుజాత, సోడే అచ్చమ్మ, ఇల్లందుల రాజేశ్వరి, కొమరం పార్వతి, రవి, రాజేష్, ప్రణయ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

# ముసురు.. జనజీవనానికి ముసుగు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో జనజీవనం స్తంభించింది. పాఠశాలలు, రోజూవారి పనులకు వెళ్లేవారికి తీవ్ర ఆటంకం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పం టలు వర్షార్పణమయ్యాయి. పలు ప్రాంతాల్లో వరద ఉధృతికి వాహనదారులు, పాదాచారుల రాక పోకలు సాగించలేకపోయారు. వాగులు వంకలు ఉప్పొంగడంతో లోలెవల్ చెప్టాలు, ఇతర రవాణా మార్గాలపై వరద పారింది. అప్రత్తమైన ప్రజాప్ర తినిధులు, అధికారులు చర్యలు చేపడుతున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


గుండాల: కిన్నెరసాని లోలెవల్ వంతెనపై ఉధృతంగా పారుతున్న వాగు


అశ్వారావుపేటరూరల్: పామాయిల్ తోటలోకి చేరిన వరద నీరు


బూర్గంపాడు: కిన్నెరసాని ఎడమకాలువకు గండిపడటంతో పంటచేలలోకి వస్తున్న వరద


చంద్రుగొండ: వర్షానికి నీట మునిగిన వరిపంట


ములకలపల్లి: అలుగు పోస్తున్న మూకమామిడి ప్రాజెక్ట్


అన్నపురెడ్డిపల్లి-సత్తుపల్లి రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు


అశ్వాపురం: తుమ్మలచెరువు-వెంకటాపురం మధ్య రహదారిపై లోతువాగు ప్రవాహం


కరకగూడెం: పద్మాపురంలో ఓ ఇంట్లోకి చేరిన వరద నీరు


కరకగూడెం: ప్రధాన రహదారిపై నుంచి ప్రవహిస్తున్న చెరువు అలుగు నీరు


కరకగూడెం: ప్రధాన రహదారిపై అలుగు నీరు ప్రవహిస్తుండడంతో అడ్డంగా పెట్టిన ట్రాక్టర్


ములకలపల్లి: కమలాపురం శివారులోని పెద్దయ్యచెరువు అలుగు ఉధృతి


మణుగూరురూరల్: ఉధృతంగా ప్రవహిస్తున్న కోడిపుంజుల వాగు


అశ్వారావుపేటరూరల్: ఊట్లపల్లిలో పూర్తిస్థాయిలో నిండిన చెరువు


ములకలపల్లి: జగన్నాథపురంలో కూలిన పెంకుటిల్లు పైకప్పు


బూర్గంపాడు: పులితేరు వద్ద నీట మునిగిన వరి మాగాణులు

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి

అశ్వాపురం: సైబర్ నేరాలపై ప్రజలు, యువత, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మిట్టగూడెంలో గిరిజన గురుకుల బాలుర డిగ్రీ కళాశాలలో బుధవారం అశ్వాపురం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పిం చారు. గంజాయి, మాదకద్రవ్యాలు రవాణా, విక్ర యంపై పోలీసులకు సమాచారం అందించాలని పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, విక్రయంపై పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం తెలిపిన వారి వివ రాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. కార్యక్ర మంలో సీఐ అశోక్‌రెడ్డి, ఎస్సైలు సురేష్, తిరుప తిరావు, కళాశాల ప్రిన్సిపల్ అనూష తదితరులు పాల్గొన్నారు.

## హాస్టళ్లలో వైద్యశిబిరాలు


అన్నపురెడ్డిపల్లి: విద్యార్థులకు ఆరోగ్య సూచనలు చేస్తున్న ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది

మణుగూరురూరల్: మండలంలోని శివలిం గాపురం బాలల సదనం, అంబేడ్కర్ సెంటర్‌లోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలికల, గిరిజన బాలికల హాస్టళ్లలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి నివారణ మందులను పంపిణీ చేశారు. వైద్యసి బ్బంది రాంప్రసాద్, రాధ, అనసూర్య, ఎంఎల్‌హె చ్‌పీలు హిమబిందు, మనీషా, లక్ష్మి, రవి, శ్రీకాంత్, ఆశావర్కర్లు, హాస్టల్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి: మండల కేంద్రంలోని గిరిజన బాలికల సంక్షేమ గురుకులంలో.. ఎర్రగుంట ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వ హించారు. విద్యార్థులకు జ్వర సంబంధిత వైద్య పరీక్షలు నిర్వహించి, పలు రకాల అనారోగ్య బాధి తులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమం లో ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దుమ్ముగూడెం: మండలంలోని కొత్తపల్లి, రామచం ద్రునిపేట, ఆర్లగూడెం, గౌరారం ఆశ్రమ పాఠశాల ల్లో డాక్టర్లు పుల్లారెడ్డి, రేణుకారెడ్డి, నాగరాజులు గురు వారం వైద్యశిబిరాలు నిర్వహించారు. విద్యార్థులను పరీక్షించి మందులు అందజేశారు. ఆశ్రమ పాఠశా లల హెచ్‌ఎంలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పినపాక: ఎల్చిరెడ్డిపల్లి ఏజీహెచ్‌ఎస్ పాఠశాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యా ధికారిణి దుర్గ భవాని, మెడికల్ అధికారి హెచ్‌ఈఓ హనుమంతు పిల్లలను పరీక్షించి అవసరమైన మందులు అందజేశారు.

## తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి


ములకలపల్లి: మాట్లాడుతున్న రమేశ్‌నాయక్

ములకలపల్లి: పోస్టాఫీసుల ద్వారా ప్రజలకు అం దించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని తపా లా శాఖ పాల్వంచ సబ్‌డివిజన్ ఇన్‌స్పెక్టర్ బి.రమే శ్‌నాయక్ సూచించారు. ములకలపల్లి జీపీ కార్యాల యంలో బుధవారం ఏర్పాటు చేసిన తపాలా చైతన్య సదస్సులో పాల్గొన్న ఆయన మాట్లాడారు. మెయిల్ ఓర్సిల్ బి.శేషు, ఎస్‌పీఎం మధు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

పినపాక: కేంద్ర ప్రభుత్వం ఇంటి వద్దకే తపాలా సేవలను అందజేస్తుందని పోస్టల్ ఐపీఓ రామ్మూర్తి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఉప్పాక బ్రాంచ్ వద్ద పోస్టల్ డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేశారు. పోస్టల్ శాఖ ద్వారా అందిస్తున్న సేవలను వివరించారు.

## సమగ్ర సర్వే నిర్వహించాలి

ములకలపల్లి: సమగ్ర సర్వే నిర్వహించి, భారీ వర్షా లతో దెబ్బతిన్న పంటచేలను నమోదు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎండీ.యూసఫ్ డిమాండ్ చేశారు. బుధవారం నీట మునిగిన పంటచేలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి నరాటి రమేష్, ఇమా నియేల్, రంజిత్, వీరభద్రారెడ్డి, కొర్రి వీరభద్రం తదితరులు ఉన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతంలో పర్యటన


గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్

దుమ్ముగూడెం: మండలంలోని గోదావరి వరద ప్రభావితమైన సున్నంబట్టి గ్రామాన్ని తహసీల్దార్ అశోక్‌కుమార్ బుధవారం సందర్శించారు. నూత నంగా బాధ్యతలు చేపట్టిన ఆయన గ్రామాన్ని సం దర్శించి వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామస్తులకు వివరించారు. అనం తరం గోదావరి ప్రాంతాన్ని సందర్శించారు. ఆయన వెంట ఆర్ఐలు లక్ష్మయ్య,కల్లూరి వెంకటేశ్వ ర్లు,సర్వేయర్ నర్సయ్య,శేఖర్ తదితరులు ఉన్నారు.

### బాధ్యతలు స్వీకరణ

దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండల తహ సీల్దార్‌గా యం.అశోక్‌కుమార్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వహి స్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా విధులు నిర్వహి స్తున్న మణిధర్ బదిలీ అయ్యారు. అశోక్‌కు మార్ గతంలో కొత్తగూడెం ఆర్డీఓ కార్యాల యంలో డీఏఓగా విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు చేపట్టిన నూతన తహసీల్దార్‌ను రెవెన్యూ సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### వ్యక్తి అదృశ్యం

చర్ల: మండలంలోని పెదమిడిసిలేరుకు చెందిన కొమరం రాముడు అదృశ్యం కాగా ఆయన కుటుంబీకుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 17న ఇంటి నుంచి వెళ్లిన రాముడు తిరిగి రాకపోవడంతో ఎక్కడ వెతికినా ఆచూకీ లేక కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశామని సీఐ రాజువర్మ తెలిపారు.

### మాజీ ఎమ్మెల్యే నివాళి

దమ్మపేట: మండలంలోని సుధాపల్లి గ్రామా నికి చెందిన కొర్సా గంగులు అనారోగ్యంతో బుధవారం మరణించగా.. మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గంగులు భౌతిక కాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాగ ర్, తాటి చంద్రం తదితరులు పాల్గొన్నారు.

### విరాళాల సేకరణ

మణుగూరుటౌన్: కేరళ వరద బాధితుల కోసం సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం దుకాణులు తిరుగుతూ విరాళాల సేకరించారు. కార్యక్ర మంలో పార్టీ మండల కార్యదర్శి కొడిశాల రాములు, నాయకులు సత్రపల్లి సాంబశివ రావు, పల్లపు నాగేశ్వరరావు, ముడకల ఉత్తం, నర్సయ్య, యాటల ఎల్లయ్య ఉన్నారు.

### కాంగ్రెస్ నాయకుడికి నివాళి

పినపాక: టీ కొత్తగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాడి దామోదర్ రెడ్డి బుధవారం ఉదయం గుండెపో టుతో మరణించారు. విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సాను భూతి తెలియజేశారు. పార్టీ నాయకులు, కార్య కర్తలు పాల్గొని నివాళులర్పించారు.

### సెలవు ప్రకటించాలి

దుమ్ముగూడెం: ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండలంలోని పాఠశాలలకు, కాలేజీకి సెలవు ప్రకటించాలని మండల ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎంఈఓ సున్నం సమ్మయ్యకు వినతిపత్రం అందజే శారు. ఐక్యకార్యచరణ కమిటీ అధ్యక్షుడు సోయం కామరాజు, గౌరవ అధ్యక్షుడు కొమరం దామోదరావు, తునికి కామేష్, కురసం రవి, సోయం రవి పాల్గొన్నారు.

### అప్రమత్తంగా ఉండాలి

కరకగూడెం: వరదల పట్ల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని కరకగూడెం తహసీల్దార్ నాగ ప్రసాద్, ఎస్సై రాజేందర్ సూచించారు.ఈ మేరకు వారు బుధవారం మండలంలో కురిసిన భారీ వర్షానికి దెబ్బతిన్న చిరుమళ్ల బ్రిడ్జి రహదారిని పరిశీలించి హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేశారు. ప్రజలెవ్వరూ అధైర్యప డాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

### కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ


లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

భద్రాచలంటౌన్: స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో బుధవారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భద్రాచలం మండలంలో 42 చెక్కు లను ఆడబిడ్డలకు అందజేసినట్లు తెలిపారు. కార్య క్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సునీత ఎల్జిబెత్, కాంగ్రెస్ నాయకులు రత్నం రమాకాంత్, నర్రా రాము, మామిడి పుల్లారావు, పుల్లగిరి నాగేంద్ర, చెగొండి శ్రీనివాస్, రాయల శ్రీను పాల్గొన్నారు.

### ఆత్మీయ సన్మానం

దమ్మపేట: ఆర్యవైశ్య సామాజిక వర్గానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులకు, మండల ఆర్యవైశ్య సం ఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మండల కేంద్రంలోని మల్లారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్ర మంలో మాజీలు అయిన దమ్మపేట జెడ్పీటీసీ సభ్యుడు పైడి వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, అన్నపురెడ్డిపల్లి వేంకటేశ్వరస్వా మి ఆలయ కమిటీ చైర్మన్ వనమా గాంధీ, వైస్ సర్పంచ్ దారా యుగంధర్ తదితరులను ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాలువా, పూలమాలతో సత్క రించారు. మండల అభివృద్ధికి వారు చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు పసుమర్తి రాంభద్రరావు, దారా ప్రసాద్, కక్కిరాల శివ తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీ నగర్ వద్ద ఆటోను వెనుక నుంచి బైక్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం.. అశ్వాపురం మండ లం గొల్లగూడెంకు చెందిన వ్యక్తి డిపో వైపు నుంచి అంబేడ్కర్ సెంటర్‌కు వస్తున్నాడు. ఈ క్రమంలో అటువైపే వెళ్తున్న ఆటోను శ్రీశ్రీ నగర్ వద్ద వెనుక నుంచి ఢీ కొట్టాడు. దీంతో తీవ్ర గాయాలపాల య్యాడు. కాగా కాంగ్రెస్ నాయకుడు కోడి అశోక్ క్షత గాత్రుడికి వెంటనే ఆటోలో 100 పడకల ఆస్పత్రికి తరలించాడు. అక్కడ చికిత్స అందిస్తున్నారు.

### సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

మణుగూరుటౌన్: సింగరేణి యాజమాన్యం నడుపు తున్న పాఠశాలల్లో సీసీ కెమెరాలతోపాటు ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరుతూ టీబీజీకేఎస్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి బుధవారం హెచ్ ఎం స్వరూపారాణికి వినతిపత్రం అందజేశారు. స్కూల్ బస్‌ల సంఖ్య పెంచాలని, ట్రాన్స్‌పోర్ట్ నిబంధనలకు లోబడే విద్యార్థులను బస్సులో రవాణా చేయాలని కోరారు. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, డైనింగ్ హాల్‌కు మరమ్మతులతో పాటు టేబుల్ ఏర్పాటు విద్యార్థులకు సరైన బల్లలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. వినతిపత్రం అందజేసిన వారిలో బంగారి పవన్‌కుమార్, మునిగెల నాగేశ్వరరావు, భరత్, రఘు, శ్రీనివాస్, రాజేశ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

### ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడికి సన్మానం

మణుగూరుటౌన్: ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడిగా, జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పదవీ కాలం పూర్తయిన గుడి పూడి కోటేశ్వరరావును ఎమ్మెల్యే పాయం వెంకటే శ్వర్లు బుధవారం సన్మానించారు. ప్రజాభవన్‌లో కోటేశ్వరరావుకు పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పారు. ఆయన సేవలను అభినందించారు.

### విద్యార్థికి సన్మానం


కరకగూడెం: సన్మానం పొందిన విద్యార్థితో ఉపాధ్యాయులు

కరకగూడెం: మండలంలోని భట్టుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థి చుం చ ప్రవీణ్ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో ప్రథమ స్థానంలో గెలుపొంది ఏ కేటగిరిలో గ్రీన్ బెల్ట్, ప్రశంసాపత్రం సాధించాడు. ఈ మేరకు పాఠశాల హెచ్ఎం మోహన్ బాబు ఆధ్వర్యంలో పాఠశాల లో నిర్వహించిన కార్యక్రమంలో గెలుపొందిన సదరు విద్యార్థి, కరాటే మాస్టర్ అఫ్రోజ్ లను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓరుగల్లులో ఈ నెల 4వ తేదీన జరిగిన రాష్ట్ర స్థాయి కరాటే పోటీ ల్లో విద్యార్థి పాల్గొని సత్తాచాటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అశోక్,సైదులు, సర స్వతీ, సుజాత దేవి, అపర్ణా, శోభా తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల గదుల్లో వర్షపు నీరు


తిప్పనపల్లి ప్రాథమిక పాఠశాల భవనం లోపలికి చేరిన వర్షపునీరు

చంద్రుగొండ: మండలంలోని తిప్పనపల్లి ముస్లిం కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాల తరగతి గదు ల్లో వర్షపు నీరు చేరింది. దీంతో విద్యార్థులు ఇళ్లకు వెనుతిరిగారు.

వివరాలిలా ఉన్నాయి. తిప్పనపల్లి గ్రామం లోని ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతులు ఉన్నాయి. సుమారు 40 మంది పిల్లలు ఉన్నాయి. ఈ పాఠశాల అభివృద్ధికి ఏడాదిక్రితం మనఊరు మనబడి పథకం కింద రూ. 5.5 లక్షలు నిధులు మంజూరయ్యాయి. సదరు నిధులతో పాఠశాల భవనం అభివృద్ధిలో భాగంగా చేసిన పనులు అనాలోచితంగా చేశారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. భవనం చుట్టూ ఎత్తుపెంచడంతో తరగతి గదుల్లో వర్షపునీరు బయటకు వెళ్లడం లేదు. తాజాగా తరగతి గదుల్లో వర్షపునీరు చేరిం దనే సమాచారం అందుకున్న ఎంపీడీఓ బయ్యా రపు అశోక్, పీఆర్ ఏఈ శ్రీనివాసరావు హుటాహు టిన పాఠశాలకు చేరుకుని పరిష్కారమార్గం చూస్తా మని హామీ ఇచ్చారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎస్. దుర్గారాంప్రసాద్ -9000327175 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎస్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

టి. రాజేష్ - 90102 23783
ఎ. నాగేశ్వరరావు - 97054 44183